
www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి
# అస్త్రం
తెలుగు దినపత్రిక
బుధవారం
13 ఆగస్టు 2025
హైదరాబాద్
సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-

## నాలుగేళ్లలో రూ.4..48 లక్షల కోట్ల ఎన్‌పిఎలు రద్దు




గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల్లో రూ.4.48 లక్షల కోట్ల మొండి బాకీలు రద్దు అయ్యాయి. అప్పులు తీసుకున్న సంస్థలు, వ్యక్తులు వడ్డీ లేదా మూలధనం చెల్లింపులను నిలిపివేస్తే.. వాటిని పారు బకాయిలు (ఎన్‌పిఎ)లుగా పరిగణిస్తారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభకు ఇచ్చిన సమాచారం ప్రకారం.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆర్థిక సంవత్సరం 2021-22 నుంచి 2024-25 మధ్య అత్యధికంగా రూ.80,197 కోట్ల ఎన్‌పిఎలను రద్దు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 68,557 కోట్లతో రెండవ స్థానంలో ఉండగా.. పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ. 65,366 కోట్లతో మూడవ స్థానంలో, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. 55,279 కోట్లతో, కెనరా బ్యాంక్ రూ. 47,359 కోట్లతో, ఇండియన్ బ్యాంక్ రూ. 29,949 కోట్ల రద్దుతో వరుస స్థానాల్లో ఉన్నాయి. మొత్తం 12 ప్రభుత్వ బ్యాంకులు రూ. 4.48 లక్షల కోట్ల మొండి బాకీలను రద్దు చేశాయి. అయితే 2021 మార్చినాటికి ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో 9.11 శాతంగా ఉన్న మొండి బాకీలు.. 2025 మార్చి నాటికి 2.58 శాతానికి తగ్గాయి.

# తెలంగాణలో భారీ వర్షాలు

- స్కూళ్లు,కాలేజీలకు సెలవులు ..
- ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం?
- ఐటీ ఉద్యోగులు ఇంటి నుంచి పని చేసేలా చూడాలి
- భారీ వర్షాలపై రేవంత్ రెడ్డి సమీక్ష
- మూడు రోజుల పాటు అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు చేయాలని ఆదేశం
- ఆకస్మిక వరదలు వస్తే ఎయిర్ లిఫ్టింగ్‌కు హెలికాప్టర్లు సిద్ధంగా ఉండాలని సూచన
- రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను ప్రత్యేకంగా నియమించాలన్న సీఎం



హైదరాబాద్

పశ్చిమ మధ్య బంగాళాకాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలుండటంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ నెల 13వ తేదీ నుంచి 16వరకు అతి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పరిస్థితిని బట్టి విద్యా సంస్థలకు సెలవులు.. ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న మూడు రోజులల్లో భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో ఇన్‌ఛార్జ్ మంత్రులకు,ఉన్నతాధికారులకు ముందస్తు చర్యలపై దిశానిర్దేశం చేశారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలి.ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో - మిగతా3లో



## సీబీఐకి వామనరావు హత్య కేసు

- లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ ఆదేశాలు
- తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు.
- లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలి
- పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశం



## బీసీ గర్జన సభ మరోసారి వాయిదా

భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు - మిగతా3లో



## దేశంలో 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై

- "దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి
- ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు
- దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం"



## తెలంగాణ రహదారి అభివృద్ధికి నూతన శకం

- మంత్రి సీతక్క
- హామ్ ప్రాజెక్టును ఆవిష్కరించిన మంత్రులు
- రహదారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హామ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించాం



## 'గణాంకాలతో సిద్ధంగా ఉండండి'

- ఎన్నికల సంఘానికి సుప్రీం సూచన
- బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే.
- బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది.
- అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలి

# ఆధార్ అప్‌డేట్ ఉంటేనే.. ఫ్రీ జర్నీ!!



- "అమ్మా.. ఆధార్ కార్డ్ అప్‌డేట్ ఉండాలె. లేకుంటే పైసలిచ్చి టికెట్ తీసుకోండి.."
- తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్న మాట
- "ఇయ్యాల్టికి వదిలేస్తున్నాం.. రేపటికల్లా అప్‌డేట్ చేసుకోండ్రి..
- లేకుంటే మాత్రం ఊకోం." ఇది మరికొందరు కండకర్లు చెబుతున్న మాట.

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఆధార్ అప్‌డేట్ ఉంటేనే ఆ ప్రయాణం వర్తిస్తుందని పలువురు కండక్టర్లు తెగేసి చెబుతు న్నారు. ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ అని ఉండడమే అందు కు ప్రధాన అభ్యంతరంగా చెబుతున్నారు. మన దేశంలో ఆధార్ కార్డులు జారీ అయ్యాక ఇప్పటిదాకా ఎలాంటి అప్‌డే ట్ చేసుకోని వాళ్లు కోట్లలోనే ఉన్నారు. అదే టైంలో.. కేవ లం పేర్లు, డేట్ ఆఫ్ బర్త్ మాత్రమే మార్చేసుకున్నవాళ్లు ఉ న్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఉమ్మడి జిల్లాల పేరుమీదే.. ఏపీ రాష్ట్రం అలాగే ఉండిపోతూ వచ్చింది. అయితే తెలంగాణలో ఫ్రీ జర్నీ అమలై ఏడాదిన్నర పైనే అవుతోంది. ఈ క్రమంలో ఆధార్ అప్‌డేట్ - మిగతా3లో



## తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి

- దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయి
- 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయి
- ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం
- ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలి

ఢిల్లీ

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగం సీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల - మిగతా3లో



## అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగింపు

- వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నాం
- భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించింది
- దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు



- ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ
- దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నాజ
- కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉంది
- ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నాం

# పోలీస్ కు ప్రశంసలు..





-గుంతను పూడ్చి ..ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చేసిన వైనం

-పలుగు, పార పట్టి మట్టి ఎత్తి పనులు.

-శభాష్ అంటూ మెచ్చుకుంటున్న ప్రయాణికులు

**సామాన్యుడి అస్త్రం, హఫీజ్ పేట్ :** అత్యంత రద్దీగా ఉండే రోడ్డు .. నిత్యం వందలాది, వేలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. దానికి తోడు హైదరాబాద్ నగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో గంటల కొద్దీ ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోతు వాహనదారులు, అటు పాదచారులకు ఇబ్బందుల తప్పడం లేదు. మరో వైపు రోడ్డు అధ్వానపపు పరిస్థితులతోనూ వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. నోళ్లు తెరుచుకొని ఉన్నట్లు గుంతలు ఎక్కడ ఎలా ఉన్నాయో తెలియని పరిస్థితి.. అయితే ఓ వైపు వర్షం.. మరో వైపు వాహనాల రద్దీ .. అటు గుంతగా మారిన రోడ్డును చూసి ఓ ట్రాఫిక్ ఎస్సై పలుగు, పార పట్టి గుంతను పూడ్చారు. వాహనాలను అదుపు చేయడం.. చలాన్ల కోసం ఫొటోలు తీయడమే కాదు .. వాహనదారులకు రోడ్డు సౌకర్యం బాగుండాలని అనుకున్నాడో ఏమో మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లేబర్ అడ్డా వద్ద గుంతగా మారిన రోడ్డును ట్రాఫిక్ కానిస్టేబుల్ సిద్దేశ్వర్ నిరంజన్ రోడ్డును బాగు చేశారు. దీంతో ఆయన చేసిన సేవ పట్ల అటు ప్రయాణికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ గా వాహనాలను కంట్రోల్ చేయడంతో పాటు వాహనదారుల రక్షణ కోసం బాద్యతగా ఆలోచించి తానే సామాన్యుడిలా అవతారమెత్తి గుంతను పూడ్చి వాహనదారుల ఇక్కట్లను తీర్చాడు. దీంతో సదరు కానిస్టేబుల్ సామాజిక బాద్యత పట్ల చూసిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ .. ఆయన సేవకు ప్రశంసలు కురిపించారు. ఏది ఏమైనా సిద్దేశ్వర్ నిరంజన్ లాంటి బాద్యతగా ఆలోచను అందరూ తమ తమ వంతుగా ఆచరించాల్సిన అవసరం ఉంది. శభాష్ నిరంజన్ అంటూ కానిస్టేబుల్ ను అభినందించారు. నిజంగా అభినందించాల్సిన విషయమే.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

తిగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు



**జగదేవపూర్ :** పేద ప్రజలకు సిఎం సహాయ నిది వరం అని తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు అన్నారు, మండలం లోని పలు గ్రామాలకు చెందిన సర్దెగని బాల్నరసమ్మ, గొర్లకడి ఉప్పలమ్మ, అలకుంట కనక రాజు ముక్కెర నర్సింలు, చంద్ర రెడ్డి, ఆకుల లక్ష్మన్, గుర్జకుంట నిర్మల, గుండ్రు స్వామి, కొంతం వెంకటేష్, రిషిత్ రెడ్డి, లకు సిఎం సహాయనిది చెక్కులను టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు సహకారంతో మంజూరైన రూ.6,80,000 /- వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ సీఎం సహాయనిది పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, జగదేవపూర్ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు 6,80,000 / రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందని చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సబ్బండ వర్గాలకు పార్టీలకు అతీతంగా పనిచేస్తుందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల కల సహకారం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బునారీ రాజు, కాంగ్రెస్ నాయకులు కిష్టయ్య, స్వామి లు పాల్గొన్నారు.

# అడ్డతీగల బెల్ట్ దందా

విచ్చలవిడిగా బెల్టు షాపులు

మండలంలో 24 బెల్టు షాపులు

నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్న

రంపచోడవరం ఎక్సైజ్ శాఖ అధికారులు

నాటు సారా ధ్వంసం బెల్ట్ షాపులకు సపోర్ట్






**అడ్డతీగల మండలం. సామాన్యుడు అస్త్రం** మండలంలో అడ్డతీగల రెండు వైన్ షాపు నుండి విచ్చలవిడిగా బెల్ట్ షాపులకి మద్యం జోరుగా సరఫరా అవుతుంది. ఇంత మద్యం అక్రమంగా బెల్ట్ షాపులకి కి సరఫరా అవుతున్న రంపచోడవరం ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు. వ్యవహరించడం పైన పలు అనుమానాలు తావిస్తుంది. ప్రభుత్వ ఆదేశాలకు జిఓ కి వ్యతిరేకంగా ఇంత మొత్తం సరఫరా జరుగుతున్న వైన్ షాపుల పైన కేసులు నమోదు చేయకపోవడం చూసి చూడనట్టుగా వ్యవహరించడం రంపచోడవరం ఎక్సైజ్ అధికారుల పనితీరు కోసమేరుపుగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ప్రకారం గ్రామాల్లో మద్యం సరఫరా చేయకూడదని ఎక్కడ బెల్ట్ షాపులు నిర్వహించకూడదని పకడ్బందీగా ఆదేశాలను నిర్వహించిన అడ్డతీగల లో మాత్రం వీటికి వ్యతిరేక కార్యకలపాలు జరుగుతున్నాయి.. అలాగే వైన్ షాప్ లో కూడా అధిక రేట్లు అమ్మకాలు జరుగుతున్నాయి సామాన్య ప్రజలు పలుమార్లు రంపచోడవరం ఎక్స్చేంజ్ అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఇప్పటివరకు స్పందించకపోవడం గమనాహరం.నాటుసారా బట్టీల పైన దృష్టి పెట్టిన ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులు కు మాత్రం మద్దతు ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎక్సైజ్ అధికారులు సేల్స్ ఎక్కువగా చూపించుకోవడం కోసం బెల్ట్ షాపులకి సరఫరా చేసిన వైన్ షాపులు యాజమాన్యం కి మద్దతు పలకడం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేక కార్యక్రమం చేస్తున్న అడ్డతీగల వైన్ షాపుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం

గజ్వేల్ ఏసీపీ నర్సింహులు

పోలీస్ డిపార్ట్మెంట్ వారికి తలంబ్రాల పంపిణీ




భద్రాచల కల్యాణనికి గోటి తలంబ్రాలు అందించి కల్యాణ అనంతరం రామకోటి సంస్థకు ముత్యాల తలంబ్రాలు భద్రాచల దేవస్థానం అందజేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ఏసీపీ నర్సింలు గారికి తలంబ్రాల పవిత్రత, వాటి విశిష్టత తెలియజేసి అందజేశారు. ఏసీపీ నర్సింలు గారి చేతుల మీదుగా అక్కడున్న పోలీస్ డిపార్ట్మెంట్ వారికి తలంబ్రాల పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ నర్సింలు గారు మాట్లాడుతూ భద్రాచల తలంబ్రాలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. లక్షల మంది భక్తులకు ఉచితంగా తలంబ్రాలు పంపిణి చేయడం రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అన్నారు. మేము భద్రాచలం వెళ్ళలేకున్న భద్రాచల తలంబ్రాలు మాకు అందడం మా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ గెలాక్సీ మరియు ఐవిఎఫ్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో బుక్క ఉజ్వల్ చదువుకొరకై ఆర్థిక సహాయం అందించడం జరిగింది




**జనగామ,ఆగస్టు 12 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జై వాసవి జై జై వాసవి వాసవి క్లబ్ గెలాక్సీ మరియు ఐవిఎఫ్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో బుక్క ఉజ్వల్ చదువుకొరకై ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈరోజు బుక్క ఉజ్వల్ కు 80500 రూ కాలేజీ ఫీజు చెల్లించడం జరిగింది అబ్బాయికి కాలేజీ అలాట్మెంట్ ఆర్డర్ కాపీ మరియు మిగిలిన అమౌంటు 2149/రూ స్థానిక అవోప బిల్డింగ్ లో అందరి సమక్షంలో ఇవ్వడం జరిగింది అబ్బాయి భవిష్యత్తు గురించి సహకరించిన జనగామ పట్టణ పరిసర ప్రాంత ఆర్యవైశ్యులు అందరికీ మరియు జనగామ వైశ్య హాస్టల్ కమిటీ ఎన్ఆర్ఐ మిత్రునికి వాణి శిశు మందిర్ 88.89 బ్యాచి కి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు ఈ కార్యక్రమంలో వాసవి గెలాక్సీ క్లబ్ జోన్ చైర్మన్ బస్వా సిద్దేశ్వర్, చార్టెడ్ ప్రెసిడెంట్ గంధ వేణు ఐవిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్ కుమార్ గుప్తా కాసాల సంతోష్ కుమార్ ఐతా శ్రీకాంత్ బస్వా పండు కూర అమృత్ తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్ ) 90వ వార్షికోత్సవాన్ని ఘనపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు



**జనగామ,ఆగస్టు 12 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** భారత విద్యార్థి ఉద్యమానికి నాంది ఏ ఐ ఎస్ ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్ ) 90వ వార్షికోత్సవాన్ని ఘనపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం డి యునస్ ముఖ్య అతిధిగా విచ్చేసి సంఘం పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ నాడు 1936 ఆగష్టు 12 న యూ పి లోని బనారస్ యూనివర్సిటీ లో ఏర్పడి భారత విద్యార్థి ఉద్యమానికి నాంది పలికిన సంఘం ఏ ఐ ఎస్ ఎఫ్ అని అన్నారు నాటి నుండి నేటి వరకు విద్యార్థుల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఏ ఐ ఎస్ ఎఫ్ అని అన్నారు. నాడు భారత స్వతంత్ర పోరాటం లో కీలక భూమిక పోషించిందని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సైతం విద్యార్థి జె ఏ సి లు ఏర్పాటు చేసి వాటికి నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సైతం తనదైన పాత్ర నిర్వహించిన సంఘం ఏ ఐ ఎస్ ఎఫ్ అని అన్నారు. విద్యార్థి అనే వాడు ఎక్కడున్నా ఒక్కడున్నా ఎగరేస్తాం ఏ ఐ ఎస్ ఎఫ్ జెండా అనే నినాదం తో విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఏ ఐ ఎస్ ఎఫ్ అని అన్నారు విద్యార్థులందరు ఏ ఐ ఎస్ ఎఫ్ జెండాను అందుకొని తమ హక్కుల సాధనకు సమస్యల పరిష్కారం కోసం నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ మాజీ నాయకులు ఎం డి రహ్మతుల్లా మండల అధ్యక్షులు పస్తం పృథ్వీరాజ్ విద్యార్థులు పాల్గొన్నారు

## రైతుల యూరియా సమస్యపై పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన

యూరియా కొరతతో బాధపడుతున్న రైతన్నలు

రైతన్నల తిప్పలు గంటల తరబడి క్యూ లైన్





**సామాన్యుడి అస్త్రం** కమలాపూర్ మండలం బచ్చల శ్రీకాంత్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా యూరియా కొరతతో బాధపడుతున్నారని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలను ప్రస్తావిస్తూ, కెసిఆర్ పాలనలో ఒక్క రైతు కూడా రోడ్డు మీదకు రాలేదని గుర్తు చేశారు. అప్పట్లో నాట్ల సమయంలోనే రైతులకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉండేదని, పదేళ్లలో ఒక్కరోజు కూడా యూరియా కొరత లేకుండా చూసుకున్నారని చెప్పారు. ఇప్పుడు మాత్రం కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్ల రైతులు యూరియా కోసం రోడ్లపై నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వాస్తవానికి రైతులను ఇబ్బందుల్లోకి నెట్టుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, మా హుజురాబాద్ నియోజకవర్గం లో జమ్మికుంట ,వీణవంక ఇల్లంతకుంట, హుజురాబాద్ ,కమలాపూర్ మండలల్లో ప్రతి రైతుకు కావలసినంత యూరియా అందించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేపడతానని హెచ్చరించారు.

సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# దేశంలో లౌక్యవాదాన్ని సమైక్యవాదాన్ని కాపాడుకుందాం

కా " సీతారం ఏచూరి జయంతి సభలో సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి సందబోయిన ఎల్లయ్య



సిపిఐఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి 73వ జయంతి సందర్భంగా సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం సిద్ధిపేట జిల్లా కార్యదర్శి సభ్యులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి గారు 1952 ఆగస్టు 12 న చెన్నై లో జన్మించారు వారు చిన్నతం నుండి పోరాటాలకు ఆకర్షితులై 1974లో భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)లో సభ్యుడిగా చేరి జెఎన్ యూ విద్యార్థి నాయకునిగా మూడు సార్లు ఎన్నికయారు అలా ఏచూరి గారి రాజకీయ ప్రస్థానం ప్రారంభమయ్యింది అలా విద్యార్థి ఉద్యమాలనుంచి పోరాటాలు చేసి అయన 1975 భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) సభ్యత్వం తీసుకొని,ఆలా బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం వారి సమస్యల పైన అనేక ఉద్యమాలు చేశారు అనేక సమస్యలను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా, భారతదేశం తరపున ఐక్యరాజ్యసమితిలో రెండు మూడు దఫాలుగా మాట్లాడటం జరిగిందని అన్నారు. భారతదేశంలో లౌకికవాదం సమైక్యవాదం కోసం నిరంతరం పాటుపడ్డారని అన్నారు. దేశంలో ప్రస్తుతం మత ఉన్మాద రాజకీయాలు అధికారంలో ఉన్నాయని ప్రజల మధ్య చీలిక తీసుకువచ్చి దేశా ఐక్యతను విచ్చిన్నం చేస్తున్నారని విమర్శించారు. భిన్న భాషలు మతాలు సాంప్రదాయం గల జీవవైవిద్యమైన భారతదేశాన్ని సంకుచిత ఆలోచనలతో దేశాన్ని విభజన చేస్తున్నారని అన్నారు రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటాలు ఇవ్వకుండా రాష్ట్రాల అభివృద్ధిని అడ్డుకోవడం జరుగుతుందని, ఉన్నత విద్య వ్యవస్థలో క్యాన్సర్లు తొలగించి గవర్నర్ల ద్వారా అప్రజాస్వామికంగా పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. దేశ స్వతంత్ర, రాజ్యాంగ స్ఫూర్తిని లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సమైక్యవాదాన్ని కాపాడుకోవాలని అందుకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు రాజు, ప్రవీణ్ రాజులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టు ఆ ప్రజాస్వామికం

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్





**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం (ఆమనగల్లు ): కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇండియా కూటమి సంసద్ టూ ఈసి ర్యాలీలో రాహుల్ గాంధీని, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలను అరెస్ట్ చేసినందుకు మంగళవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్ ఆద్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వస్పుల శ్రీకాంత్ మాట్లాడుతూ.. అరెస్టులకు భయపడే వ్యక్తి రాహుల్ గాంధీ కాదన్నారు. బీసీల కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 42 శాతం రిజర్వేషన్లు బిల్లుకి రాష్ట్రంలో బీజేపీ నేతలు మద్దతు..కేంద్రంలో మొండిచెయ్యి చూపారని అన్నారు. పోయిన ఎన్నికల్లో చంద్రబాబు, నితీశ్ కుమార్ అండతో మోడీ ప్రధాని అయ్యారని, వచ్చే ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం,మండల అధ్యక్షులు జగన్,పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య,మాజీ ఎంపీపీ దావా ధనంజయ్య, మాజీ సర్పంచ్ పర్వతాలు,ముఖ్య నాయకులు ఆదివాసీ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్,పెరుమండ్ల వెంకట్ రెడ్డి,యువ నాయకులు అవినాష్ రెడ్డి, గాజుల సురేష్,అలీమ్,కృష్ణ, రాజేందర్,కుమార్, రవి, పాతకోట రాజు,అమనగల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాదర్,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కరీం,కాలే మల్లయ్య,సోషల్ మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్,మహేష్,యువజన కాంగ్రెస్ నాయకులు గద్ద శివ, మైసయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యుల అరెస్టు అప్రజాస్వామికం.

ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సిగ్గుచేటు.

ఓట్ల చోరీపై కేంద్ర ఎలక్షన్ కమిషన్ వాస్తవాలను వెల్లడించాలి .

జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు .



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులపై ఎన్డీఏ సర్కార్ వ్యవహరించిన తీరును జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు తప్పుపట్టారు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబాల రాజు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న ఓట్ల చోరీపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున కర్గే పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత ప్రియాంక గాంధీ తో పాటు విపక్ష పార్లమెంట్ సభ్యులు ప్రశ్నిస్తే అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు ఓట్ల గల్లంతుపై కేంద్ర ఎలక్షన్ కమిషన్ వాస్తవాలు చెప్పాలని ప్రజల పక్షాన నిలబడడానికి ర్యాలీ నిర్వహిస్తే పోలీస్ బలగాలతో అడ్డుకోవడం అన్యాయం అన్నారు ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం నిజంగా సిగ్గుచేటన్నారు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశమైన భారత్ లో ఓటే ప్రధాన ఆయుధం అన్నారు అలాంటి ఓటును ధన దాహంతో కేంద్రంతో కుమ్మక్కైన ఎలక్షన్ కమిషన్ కర్ణాటకలోని ఓ పార్లమెంట్ పరిధిలో లక్ష ఓట్లను బీహార్ రాష్ట్రంలో 58 వేల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనన్నారు అధికారం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ ఎంతటి దిగజారుడు రాజకీయాలైన చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు కేంద్రం ఒత్తిళ్లకు తలొగ్గి ఎన్నికల కమిషన్ ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదని అంబాల రాజు హితువు పలికారు ఈ ఓట్ల చోరీకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరు సైతం భాగస్వామ్యులు కావాలనుకుంటే 9650003420 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని అంబాల రాజు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేనా రమేష్ కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామిడి సూర్యతేజారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలో ఘనంగా లైబ్రేరియన్ దినోత్సవం .

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : జమ్మికుంట పట్టణ గ్రంథాలయంలో గ్రంథాలయ పాలకురాలు కె,లక్ష్మి ఏర్పాటు చేసినటువంటి,షియాలి రామామృత రంగనాథన్, భారతదేశంలో లైబ్రరీ సైన్స్ పితామహుడిగా పేరుగాంచిన వ్యక్తి. ఆయన 1892 ఆగస్టు 12న జన్మదిన సందర్భంగా, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, లైబ్రేరియన్ దినోత్సవం గా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా రీడర్స్ కమిటీ చైర్మన్, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న అయన ఫోటోకి పూలు వేసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది మరియు గ్రంథాలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అలాగే హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ దృష్టికి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి మరియు గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం దృష్టికి తీసుకెళ్లి మరింత, అభివృద్ధి దిశగా, కృషి చేస్తానని మాట్లాడడం జరిగింది . ఈ కార్యక్రమం లో ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు ఎస్ లక్ష్మి దేవి, పి ఇందిరా, గ్రంథాలయ పాఠ్యకులు మరియు విద్యార్థిని విద్యార్థులు, లీడర్స్ కమిటీ కార్యదర్శి కామిశెట్టి



పాపయ్య , రికార్డు అసిస్టెంట్ పద్మ, గ్రంథాలయ సహాయకురాలు మమత, మరియు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ఎబూసీ శ్రీనివాస్ ను శాలువతో సన్మానించిన మున్నూరు సంఘ నాయకులు.

మున్నూరు కాపులందరూ ఐక్యమత్యంతో ఉండాలి.

మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : మున్నూరు కాపు సోదరులందరూ ఏకతాటి పైకి వచ్చి ఐకమత్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవచ్చునని మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘ నాయకులు ఏ బూసి శ్రీనివాస్ ను శాలువాతో ఘన సన్మానము చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్నూరు కాపు కులస్తులను సంఘటితపరిచి ,వారి ఐక్యత కొరకు పాటుపడతానన్నారు. కుల ఐక్యత అనేది చారిత్రక ,సామాజిక ,రాజకీయ పరంగా చాలా ముఖ్యమైన అంశమని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి కుమార్, సల్ల రవి, ఏ బూసి అజయ్ కుమార్, సల్ల శ్రీనివాస్, ఏ బూసి మహేందర్, ఏ బూసి అన్వేష్, సల్ల మహేష్, ఏ బూసి అభిలాష్, సల్ల శ్రావణ్ కుమార్, ఏ బూసి వినయ్ కుమార్, ఏ బూసి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మకు పసుపు కొమ్ములతో అలంకరణ



**జనగామ,ఆగస్టు 12 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** బాలాజీ నగర్ మూడవ వార్డు పరిధిలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పసుపు కొమ్ముల అలంకరణ రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. శ్రావణమాసం మంగళవారం స్త్రీలకు చాలా ముఖ్యమైనది. ఈ మాసంలో అమ్మవారిని పసుపు కొమ్ములతో అలంకరించడం అనేది శుభ్రత, ఆరోగ్యం, ఆనందం మరియు శ్రేయస్సును కోరుతూ చేసే ఆచారం ఇలా దర్శించుకోవడం ద్వారా భక్తులు తమ కష్టాలు తొలగిపోయి సుఖశాంతులు అష్టైశ్వర్యాలు పొందుతారని నమ్ముతారు పసుపు కొమ్ములతో చేసిన తోరణాలను అమ్మవారి విగ్రహాన్ని చుట్టుకట్టి అలంకరించారు ఆలయ అర్చకుడు మారుపాక శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పరిసర ప్రాంతాల నుండి భక్తులు హాజరై ప్రత్యేకమైన కుంకుమార్చనలు పూజలు చేశారు. ప్రశాంత వదనంలో అమ్మవారిని చూసి భక్తులు తన్మయత్వం చెందారు

## గొల్లపల్లిలో చోరీ.. 18 తులాల వెండి, మూడు గ్రాముల బంగారం, 8వేల నగదు మాయం!







**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో గల బండి సమ్మయ్య అనే వ్యక్తి ఇంట్లో రాత్రి చోరీ జరిగింది. హుజురాబాద్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బండి సమ్మయ్య గత నెల రోజుల క్రితం నుండి కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సర్జరీ చేసుకొని చికిత్స పొందుతున్నాడు. ఇటీవల కాలంలో కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి తిరిగి మళ్ళీ వెళ్ళిపోయారు. ఇంటిలో ఎవరూ లేరని భావించిన దొంగలు ఇంటిలో చొరబడి 18 తులాల వెండితో పాటు మూడు గ్రాముల బంగారం, 8 వేల రూపాయల నగదును చోరీ చేసినట్లు బాధితురాలు సమ్మక్క తెలిపింది. ఇంటికి వేసిన తాళాలు సైతం పగలగొట్టి ఎత్తుకొని వెళ్లారని పక్కింటి వారు సమాచారం ఇస్తే ఇంటికి వచ్చి చూడడం జరిగిందని పేర్కొన్నారు. సంఘటన స్థలానికి బ్లూ కోల్ట్స్ పోలీసులు చేరుకొని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలి 14 వ రోజుకు చేరుకున్నా రిలే నిరాహారదీక్షలు




**జనగామ,ఆగస్టు 12 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలి - సాంబరాజు దుర్గాప్రసాద్ గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 14 వ రోజుకు చేరుకున్నాయి. సీపీఎం మండల కమిటీ సభ్యులు శ్రీ సంబరాజు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ జనగామ హుస్నాబాద్ మార్గంలో వడ్లకొండ గానుగుపహాడ్ వద్ద తాత్కాలిక రోడ్డు ఏ క్షణమైనా కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నది అని ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వీడాలి అని అన్నారు. చీటకోడూర్ వద్ద హై లెవెల్ వంతెన నిర్మించకుంటే జరగబోయే సంఘటన ల కు ప్రభుత్వం ఏ బాధ్యత వహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మునిగే ఉదయ్ నరసింగరావు,రావుల రఘు గౌడ్ , మునిగే మధు,వల్లేపు శేఖర్,తాటికొండ ప్రశాంత్, పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన కామ్రేడ్ కే. ఎల్ మహేంద్ర 18 వ వర్ధంతి వేడుకలు

**నివాళులు అర్పించిన ఏ ఐ టి యు సీ నాయకులు కార్యకర్తలు కార్మికులు.**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని 12** సింగరేణి కార్మికుల కు పది శాతం లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత, ప్రపంచ కార్మిక సంఘాల మాజీ అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ కే.ఎల్.మహేంద్ర 18 వ వర్ధంతి సందర్భంగా సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్స్ ఓసిపి 5 లలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో మహేంద్ర చిత్ర పటాలకు నాయకులు , కార్యకర్తలు కార్మికులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం జిడికె 2ఎ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ కె.ఎల్. మహేంద్ర జీవితం భారత కార్మిక వర్గ ఆరాట పోరాటాల తో ముడి వేసుకొన్నదని, కార్మిక సంఘాల నిర్మాతగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు గా , వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గా విస్తరించిన ఆయన జీవితం దశాబ్దాల భారత కార్మికోద్యమ సజీవ చరిత్ర అని ఆయన అన్నారు. కామ్రేడ్ కె.ఎల్.మహేంద్ర జీవితం ప్రజల కోసం పని చేసే వారందరి కి, ముఖ్యంగా కార్మిక రంగంలో పనిచేసే వారికి స్ఫూర్తినిస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదని సింగరేణిలో లాభాల వాటాని సాధించిన ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా జిడికె 2ఎ ఇంక్లైన్ గనిలో వారికి నివాళు లర్పించి వారి సేవలను స్మరించుకోవడం జరిగిందని, ప్రపంచీకరణ, ప్రపంచ శాంతికోసం, దోపిడి, పీడనలేని సమాజం కోసం శ్రామిక వర్గ శ్రేయోరాజ్యం కోసం కలలు కనటమే కాదు, కలలను నిజం చేసుకోవటం కోసం తన జీవిత కాలమంతా అలుపెరగని పోరాటం చేసిన అంతర్జాతీయ శ్రామిక యోధుడు కామ్రేడ్ కె.ఎల్.మహేంద్ర అని ఆయన అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా ఆయన సేవలు చిరస్మరణీయమని ముఖ్యంగా సింగరేణిలో



వేతన పెంపు పని గంటల పరిమితి, పెన్షన్, రిటైర్మెంట్ ప్రయోజనాలు, పని ప్రదేశాలలో భద్రతతో కూడిన సురక్షిత పని వాతావరణం, మహిళ కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించారని ఆయన అన్నారు. కార్మిక ప్రయోజనాలతో పాటు వారి కుటుంబ సభ్యుల శ్రేయస్సు కొరకు ఏరియా స్థాయి పాఠశాలలు, హాస్పటల్ ఏర్పాటుకు కృషి చేశారని ఆయన అన్నారు. ముఖ్యంగా నేడు సింగరేణి కార్మికులు ప్రతి సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాల నుండి లాభాల్లో వాటా పొందుతున్నామంటే కే.ఎల్ మహేంద్ర ఆనాటి పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. నాడు కార్మికుల్లో అందించిన చైతన్యంతో 10% శాతం ఉన్న లాభాల్లో వాటా బోనస్ ను నేడు 33% శాతం కి తెచ్చుకోగలిగామని ఆయన అన్నారు.

**ఏఐటియుసి పై విమర్శలు చేయడం సరైంది కాదు.**

అదేవిధంగా సింగరేణి లో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన నాటి నుండి నేటి వరకు సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని, రెండు సార్లు డైరెక్టర్ ఫా స్థాయి స్ట్రక్చర్ సమావేశం, ఒకసారి సి అండ్ ఎండి స్థాయి సమావేశాలు జరిగాయని ఎన్నికల సమయంలో కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కొన్ని సంఘాలు ఏఐటియుసి పై అనవసరంగా విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం లో రాజకీయ జోక్యం వల్ల నేటి ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా అదే విధంగా



వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు.నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు ఏఐటియుసి చేసిన పోరాట ఫలితమేనని ఆయన అన్నారు. సింగరేణి సొమ్మును ఇష్టానుసారంగా వాడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం పై దాదాపు ముప్పై ఐదు కోట్ల రూపాయల బకాయిలు సింగరేణి కి ఇప్పించేందుకు కృషి చేయని ఐఎన్టీయుసి నాయకులు ఏఐటియుసి పై విమర్శలు చేయడం కాదని ఆయన అన్నారు.


**ఏఐటియుసి లో చేరికలు**

జిడికే 2ఎ లో పని చేస్తున్న కొంతమంది మైనింగ్ స్టాఫ్ తో పాటు యువ కార్మికుల కు ఏఐటియుసి లో చేరిన సందర్భంగా సీతారామయ్య ఎల్లా గౌడ్ లు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. హెడ్ ఓవర్ మెన్ లు బండి ఐలయ్య, బుధారపు రాజేష్, మైనింగ్ సర్దార్ లు అఖిల్, నవీన్ లతో పాటు బదిలీ వర్కర్స్ మర్త్గొడి రాజేష్, అక్షయ్, గణేష్, మోదుగుల ప్రణీత్ లతో పాటు 35 మంది చేరిన వారిలో ఉన్నారు. ఏఐటియుసి జిడికె 2ఎ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ కారంపూరి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, మిట్ట శంకర్ గండి ప్రసాద్ సయ్యద్ సోహేల్, ఎం.ఎ.గౌస్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, బుడిమె సమ్మయ్య, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి, వేముల అశోక్, అజీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవయిత్రి అనిశెట్టి రజిత మృతి సాహితి ప్రపంచానికి తీరని లోటు

**జనగామ,ఆగస్టు 12 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** ప్రముఖ కవయిత్రి, విమర్శకురాలు, ఉద్యమకారిణి అనిశెట్టి రజిత మృతి సాహితి ప్రపంచానికి తీరని లోటని జనగామ జిల్లా కవులు కళాకారులు, కళా సాహితి సంస్థలు పేర్కొన్నాయి మంగళవారం రజిత మృతి సంతాపం ప్రకటించారు.ఈ సంతాపం సందేశంలో అనిశెట్టి రజిత తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి స్త్రీ విముక్తి, స్త్రీకి సామాజిక సమానత్వం కోసం రచనలు చేసిన రచయిత్రి అని అన్నారు. 2017 లో తెలంగాణ ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర విశిష్ట మహిళా పురస్కారం అందుకున్నారని, చదువుతున్న సమయంలో ప్రజాకవి కాళోజీ ధిక్కార స్వర వారసత్వాన్ని అందిపుచ్చుకుని తెలంగాణ తొలిదశ ఉద్యమంలో పాల్గొన్నారని, ఈమె హన్మకొండలో మహిళా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి తెలంగాణ ఏర్పాటుపై తనకున్న మక్కువను చాటిందన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ ప్రోత్సాహంతో మలిదశ ఉద్యమంలో పాల్గొని అనేక బహిరంగ సభల్లో తన ఉపన్యాసాలతో ప్రజలను ఉద్యమం వైపు ఆకర్షితులు అయ్యేలా చేశారని గుర్తు చేశారు. 1973లో 'చైతన్యం పడగెత్తింది' అనే తొలిరచనతో ఈమె తన సాహిత్య జీవితాన్ని ఆరంభించారని, గులాబీలు జ్వలిస్తున్నాయి (కవిత్వం 1994) నేనొక నల్లమబ్బునవుతా (కవిత్వం 1997) చెమటచెట్టు (కవిత్వం 1999) ఓ లచ్చువ్వ (దీర్ఘకవిత 2005) ఉసురు (కవిత్వం 2002) గోరంతదీపాలు (నానీలు 2005) దస్తఖత్ (హైకూలు2005) అనగనగా కాలం (కవిత్వం 2005) మట్టిబంధం (కథా సంపుటి 2006) నన్హే ఓ నన్హే మార్కెట్ స్మార్ట్ శ్రీమతి లాంటి ఎన్నో రచనలు చేశారని అన్నారు. అనిశెట్టి రజిత అలుపెరగని పోరాటం చేశారని కవులకు, రచయితల స్ఫూర్తి దాతగా నిలిచారని అన్నారు.ఈ సందర్భంగా సంతాపం ప్రకటించినవారిలో జనగామ జిల్లా కవులు కళాకారులు కోడం కుమారస్వామి డాక్టర్ రాపోలు సత్యనారాయణ, సాంబరాజు యాదగిరి, పానుగంటి రామమూర్తి, జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహచారి, లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, గడ్డం మనోజ్







కుమార్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్, చిలుమోజు సాయికిరణ్, నక్క సురేష్, జోగు అంజయ్య, నిమ్మ జైపాల్ రెడ్డి, అంకాల సోమయ్య, మాన్యపు భుజేందర్ తదితరులు ఉన్నారు

# ఫారెస్ట్ శాఖ అధికారులు సెటిల్మెంట్లు దందా





**వర్షంలో సెటిల్మెంట్**

**వ్యాపారస్తులు వద్ద పదివేలు డిమాండ్**

**వైరల్ అవుతున్న వీడియో**

**5000 రూపాయలు అడిగిన ఫారెస్ట్ ఎవరు**

**దేవీపట్నం మండలం. సామాన్యుడు అస్త్రం** మండలంలో ఇందుకూరు రేంజ్ పరిధిలో ఫారెస్ట్ శాఖ అధికారులు అవినీతిలో అక్రమాలు తెరపైకి వస్తున్నాయి. జీడి మామిడి కలప తరలిస్తున్న వ్యాపారస్తులను పదివేల రూపాయలు ఇవ్వాలని వ్యాపారస్తున్న అడిగిన వీడియో వైరల్ అవుతుంది. ఫారెస్ట్ 5000. ఇస్తున్నావు నాకు 3000 ఇవ్వడం ఏమిటి నాకు కూడా 5000 ఇవ్వాలని ఫారెస్ట్ గార్డు బహిరంగనే వర్షంలో వ్యాపారస్తుల్ని అడగడంతో మరింత ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. వ్యాపారస్తుడు తాను ఇవ్వలేనని ఫారెస్ట్కు మీకు కలిపి ఎనిమిది వేలు మాత్రమే ఇస్తానని అక్కడికి ఒప్పుకోకపోవడంతో నాకు కూడా 5000 కావాలని డిమాండ్ చేయడం ఆసక్తికరంగా మారింది. అడవిని కాపాడాల్సిన ఫారెస్ట్ శాఖ అధికారులు లంచాలు మరిగి అర్ధరాత్రిలో వర్షాలకు కూడా రోడ్లమీద సెటిల్మెంట్లు చేయడం జరుగుతుంది. ఇంత అవినీతికి పాల్పడుతున్న ఫారెస్ట్ శాఖ అధికారులు పైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పరువురు కోరుతున్నారు.

**డిఎఫ్ఓ రవీందర్ ని వివరణ కోరగా**

పదివేల రూపాయలు లంచం అడిగిన విషయం పైన ఎంక్వయిరీ చేసి సంబంధించిన అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు

## జమ్మికుంట పట్టణంలోని ప్రమాదశాత్తు నాయిని చెరువులో పడి వ్యక్తి మృతి








**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో 12 ఆగస్టు 2025 రోజున జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో మహమ్మద్ ఇమ్రాన్ తండ్రి అలీ వయసు 41 గ్రామం జమ్మికుంట అను అతడు పోలీస్ స్టేషన్ కి వచ్చి తన బాబాయి అయిన మహమ్మద్ జబ్బర్ తండ్రి అంకుష్ వయసు 64 అను వ్యక్తికి మతిస్థిమితం సరిగా ఉండదు అని తనకి ఎలాంటి త్రాడు దొరికిన తన పాయింట్ నడుముకి కట్టుకుని అలవాటు ఉంది అని అలాగే తేదీ 12 ఆగస్టు రోజున ఉదయం 9 గంటలకు ఇంటి నుండి బయటకు వాష్ రూమ్ కి అని నాయిని చెరువు దగ్గరికి వెళ్లి ప్రమాదవశాత్తుగా అందులో పడిపోయి ఈత రాక చనిపోయి పైకి తేలి ఉండగా చుట్టు ప్రక్కన ఉన్న వ్యక్తులు చూసి తమకి తెలియజేయగా వెళ్లి చూసేసరికి తన బాబాయి అయిన మహమ్మద్ జబ్బర్ అను అతడు చనిపోయి ఉన్నాడని జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న జమ్మికుంట పట్టాన సీఐ రామకృష్ణ .

## కాశిరెడ్డి గూడ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు

**సీసీ కెమెరాల దాత కిరణ్ కుమార్ ని స్థానిక పోలీస్ అధికారులు అభినందించారు**





**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ నగర్ మండలంలోని కాశిరెడ్డి గూడ గ్రామంలో గ్రామ ప్రజలు మరియు యువకుల సహకారంతో ఏర్పరిచిన సిసి కెమెరాల ప్రారంభవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ రెడ్డి ,సీఐ విజయ్ కుమార్,ఎస్ఐ రాజేష్ పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేర నిరోధనలో మరియు పరిశోధనలో సీసీ కెమెరాల పాత్ర ప్రత్యేకమని, మండలంలోని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయించిన దాత కిరణ్ కుమార్ ని స్థానిక పోలీస్ అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాశిరెడ్డి గూడ గ్రామ మాజీ తొలి సర్పంచ్ దినాశంకర్ యాదవ్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ అరెస్టులతో హిందువులను అణిచివేయలేరు..

**షాద్ నగర్ బజరంగ్ దళ్ నాయకుల అరెస్టు..**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** జై పెద్దమ్మ తల్లి బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి ఆలయ పరిరక్షణ కోసం కార్యాచరణ రూపొందించారు ఈనెల 12 వ తేదీ సామూహిక లలితాసహస్రనామ పారాయణం మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పెద్దమ్మ తల్లి దేవాలయం దగ్గరకు బయలు దేరిన టువంటి మండల నాయకులను అరెస్టు చేసిన పోలీసులు. ఆత్మీయ హిందూబంధువులకు మరియు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని కోరుకుంటున్నాం.. అరెస్ట్ అయిన నాయకులు బజరంగ్ దళ్ జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ, పట్టణ సంయోజక్ వినయ్, పట్టణ సహా సంయోజక్ భాను, విశ్వహిందూ పరిషత్ పట్టణ కోశాధికారి దిలీప్ రెడ్డి తదితరులు ఉన్నారు..

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:**



దేశంలో ఎలక్షన్ కమిషన్ ను అడ్డుపెట్టుకొని నరేంద్ర మోడీ చేసిన ఓట్ల దొంగతనానికి నిరసనగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహనం చేశారు. మోదీ దిష్టి బొమ్మ దహనం చేసే కార్యక్రమంలో పోలీసులు, కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది.వెంటనే కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసనలు తెలిపారు.విజయవంతంగా కాంగ్రెస్ నాయకులు నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ ను తన ఆధీనంలో పెట్టుకొని దేశంలో ఎన్నో వేల ఓట్లు దొంగతనం గా సృష్టించి మోడీ అధికారంలోకి వచ్చాడని, అంతేగాని ప్రజలు ఎన్నుకున్న నాయకుడు కాదని ,దేశానికి నైతికంగా మోడీ ప్రధాని కాదని కేశ వేణు అన్నారు. రాహుల్ గాంధీ మోడీ చేసిన దొంగ ఓట్ల ప్రక్రియను బయటపెడితే బీజేపీ నాయకులు ఏం చేయలో అర్థం కాక రాహుల్ గాంధీ పై అవాక్కులు, చవాకులు పేలుస్తున్నారని ప్రజలు ఇప్పటికైనా గమనించాలని ,నిజమైన నాయకులు ఎవరు స్వార్థాల కొరకు వ్యవస్థలను వాడుకుంటున్నారో గమనించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ రామ కృష్ణ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు యాదగిరి,వివిధ ఆలయాల చైర్మన్ లు లవంగ ప్రమోద్, మధు సుధాన్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ కృష్ణ,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్,సంగెం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నోటిఫికేషన్ లోపు మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తి చేయాలి







. కర్ర సత్యప్రసన్న రెడ్డి

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం ఇందిరా భవన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసారు . సత్యప్రసన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా స్థాయి మరియు మండల .గ్రామ బ్లాక్ ,కమిటీలు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ లోపు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కొత్తగా పది లక్షలకు పైగా రేషన్ కార్డులు అందజేయడంతో పాటు ,ఉచిత బస్సు, ఉచిత కరెంటు,మరియు సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కష్టపడాలని కోరారు అదేవిధంగా జనాభాలో సగభాగం ఉన్న మహిళలు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని స్థానిక సంస్థలలో 50% మహిళా ప్రతినిధులు ఉన్నట్లుగా శాసనసభలో మరియు పార్లమెంటులో 50శాతం మహిళ సభ్యులు ఉండేటట్లు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని కోరారు జిల్లాలో నామినేట్ పదవుల్లో 50% పదవులు మహిళలకు కేటాయించాలని మహిళా కాంగ్రెస్లో కష్టపడ్డ మహిళా నేతలను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికలలో టికెట్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తా నని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో గాజుల సుకన్య కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్,రాష్ట్ర మహిళా కార్యదర్శి వంగల కళ్యాణి,కరీంనగర్ జిల్లా పట్టణ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు,కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు,మండల కమిటీలు ,బ్లాక్ కమిటీలు పట్టణ కమిటీలు బూత్ కమిటీల మెంబర్స్ మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్ట్ మరియు బ్యాచ్ ల పంపిణీ:





- తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దారముని గణేష్

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం (పంజుగుల): కల్వకుర్తి మండల పరిధిలోని పంజిగుళ్ల గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్ట్ మరియు బ్యాడ్జ్ లను గణేష్ మిత్రుడు పంజగుల గ్రామానికి చెందిన కొప్పుల జయవర్ధన్ రెడ్డి ఆస్ట్రేలియాలో స్థిరపడ్డా తన మిత్రుని సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టు మరియు బ్యాడ్జ్ లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యార్థులకు తనకు తోచిన సహకారాన్ని గత కొద్ది సంవత్సరాలుగా చేస్తున్నానని ఇప్పటికి దాతల సహాయంతో సుమారు 6 లక్షలకు పైగా ఖర్చుతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా కృషి చేశానని ప్రభుత్వ పాఠశాలలు బలంగా ఉంటేనే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యను అభ్యసించి పల్లెటూర్ల నుండి గ్రామాల నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి ఉద్యోగాలు సాధిస్తారని ఆశాభావంతోనే పంజుగుల గ్రామంలో విద్యార్థులకు ఎప్పటికీ ఎప్పటికప్పుడు నూతన వరవడితో విద్యాను అందించే విధంగా సహకరిస్తుంటారని మంగళవారం పాఠశాల విద్యార్థులకు తమకు తోచిన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని అదేవిధంగా విద్యార్థులు అందరూ విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులను గౌరవించి శ్రద్ధగా విద్యను అభ్యసించాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా తమ మిత్రునికి విషయం చెప్పగానే స్పందించి వెంటనే సహకరించినందుకు జైవర్ధన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి గుత్తి కృష్ణ, ఉపాధ్యాయ బృందం రామేశ్వరయ్య, ఆంజనేయులు, శివకుమార్,వైడూర్య, మురళి, గ్రామ యువకులు బాలరాజ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## టీసీ కోసం డబ్బులు డిమాండ్ చేసిన జమ్మికుంట లోని విద్యోదయా ప్రవేట్ హై స్కూల్ యాజమాన్యం ...

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ ప్రైవేట్ హైస్కూల్ లో టిసి కోసం రెండు వేల రూపాయలు డిమాండ్ చేయగా విద్యార్థి తండ్రి ఎడ్ల శ్రీనివాస్ నిరసన వ్యక్తం చేస్తూ విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసింది కాకుండా టిసి కోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి టిసి కోసం అదనంగా రెండు వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు, నేను నిరుపేద రైతును ఫీజు కట్టడానికి డబ్బులేక ప్రభుత్వ స్కూల్లో నా కుమారుడిని చేర్పించాను అని, రెండు నెలల నుంచి విద్యోదయ స్కూల్ యాజమాన్యం నన్ను ఇబ్బంది పెట్టగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు దృష్టికి తీసువెళ్ళానని, స్వయంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు స్కూల్ కి వచ్చి టిసి కి డబ్బులు ఎందుకు అనగా స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి రెండు వేల రూపాయలు కడితేనే టిసి ఇవ్వడం జరుగుతుంది అని, మాకు జిల్లా, మండల విద్యాశాఖాధికారులకు ఖర్చులు ఉంటాయని తెలిపారు, టిసి కి డబ్బులు కడుతాం దానికి రసీదు ఇవ్వమని అడుగగా అలా ఇవ్వమని తెలుపగా, మండల విద్యాధికారి హేమలత ని ఫోన్లో కొలకాని రాజు సంప్రదించగా టిసి కి ఎలాంటి డబ్బులు కట్టాల్సిన అవసరం లేదని, మీరు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లగా సాయంత్రం వచ్చి టిసి తీసుకోవాలని బతిమాలడం ఏంటని ప్రశ్నించారు, ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ స్కూల్ పై మండల, జిల్లా విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేస్తామని, జమ్మికుంటలోని ఏ విద్యా సంస్థలైన



టిసిల కోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తే విద్యా సంస్థలను ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు, ఈకార్యక్రమంలో జిల్లా యువమోర్చ అధికార ప్రతినిధి కైలాసకొటి గణేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, మేడిపల్లి మహేష్, సిరియాల విజయ్, మ్యాదరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎంత ప్రమాదకరమో పిల్లలకు అవగాహన కల్పించాలి

: సీఐ ఆర్. మల్లికార్జునరావు

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక** అనకాపల్లి జిల్లా పరవాడ : ముత్యాలంపాలెం హైస్కూల్లో పరవాడ పోలీస్ స్టేషన్ సీఐ ఆర్. మల్లికార్జునరావు ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో విద్యార్థులకు గంజాయి వంటి మత్తు ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని, అలాంటి కార్యకలాపాలు గమనించినా లేదా సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఎవరైనా విద్యార్థులకు మత్తు పదార్థాలు అందజేసినా లేదా వాడుకకు ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రిన్సిపాల్ మరియు సిబ్బందికి విద్యార్థులపై నిఘా వుంచాలని, స్కూల్ మరియు పరిసరాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా





విద్యార్థులను ఉద్దేశించి మంచి ప్రవర్తన అలవర్చుకోవాలని పోలీసులవైపు నుంచి సూచించారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చొరవ చూపి, ఇంటి వద్ద పిల్లలు క్రమశిక్షణతో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎస్సై మహలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.అప్పలరాజు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, మహిళా పోలీస్ శిరీష ఇతర సిబ్బంది మరియు సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

**జనగామ,ఆగస్టు 12 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో... అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు



ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు 9052308621 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలు తక్షణమే తెలియజేసి అధికారులు వెంటనే చర్యలు తీసుకునే విధంగా సహకరించాలన్నారు

## బాలికల జూనియర్ కళాశాలలో కొబ్బరి మొక్కల పెంపకం



**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కొబ్బరి మొక్కలను నాటారు. ఇది వరకే మొక్కల పెంపకంలో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందిన నేపథ్యంలో కళాశాలలో మంగళవారం కొబ్బరి మొక్కలను కూడా పెంచేందుకు ప్రిన్సిపాల్ ఆసక్తిని కనబరిచారు. కళాశాలకు చెందిన నాలుగో తరగతి ఉద్యోగి సుంకరీ లక్ష్మణ్ నాలుగు కొబ్బరి మొక్కలను కళాశాల లో పెంచేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ కొబ్బరి మొక్కలను కళాశాల ఆవరణలో నాటారు. కళాశాల అధ్యాపక బృందం, నేషనల్ హ్యూమన్ రైట్స్ నిజామాబాద్ నగర కమిటీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

## (సంక్షేమ అధికారిని నిర్మల జ్యోతిని మర్యాదపూర్వకంగా కలిసిన మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి)

(కలవకూరి అబ్రహం)



**(( సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక: డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** ఈరోజు ప్రకాశం జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి ని ఒంగోలులో మర్యాదపూర్వకంగా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కలవకూరి అబ్రహం కలవటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న అన్ని వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు విద్యార్థిని విద్యార్థులకు కల్పించాలని మరియు గిద్దలూరు నియోజకవర్గం కంభం పట్టణంలో కళాశాల బాలికల వసతిగృహము మరియు కళాశాల బాలుర వసతిగృహము ఏర్పాటు చేయుటకు తమ వంతుగా కృషి చేయాలని కోరడం జరిగినది.

## ట్రాక్టర్ స్టీరింగ్ త్రిప్పిన ఎం.ఎల్.ఏ అశోక్ రెడ్డి




**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక : డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** సూపర్ సిక్స్లో భాగంగా" అన్నదాత సుఖీభవ" తొలి విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ. సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా "అన్నదాత సుఖీభవ" పథకం తొలి విడత డబ్బులు రాష్ట్రవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు గిద్దలూరు పట్టణంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తానే స్వయంగా ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ భారీ ట్రాక్టర్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫ్యూ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ.



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఆలమూరు మండలం, జొన్నాడ. ఇటీవల తెలంగాణ జనగాంలో న్యూ స్టార్ చైనీస్ కుంగ్ ఫ్యూ అకాడమీ వారు నిర్వహించిన నాలుగవ జాతీయస్థాయి కుంఫు అండ్ కరాటే పోటీలలో ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన వారియర్ మాంక్స్ కుంగ్ ఫ్యూ విద్యార్థులు కటౌస్ స్పారింగ్ విభాగాల్లో పథకాలు సాధించినట్లు మాస్టర్ కే సత్తిబాబు తెలిపారు. వివరాలు ప్రకారం కటౌస్ బ్లూ బెల్ట్ విభాగంలో కే జై సాయి చరణ్ గోల్డ్ మెడల్,స్పేరింగ్ ఎల్లో బెల్ట్ విభాగంలో వి హేమలత గోల్డ్ మెడల్,వి పావని గోల్డ్ మెడల్,ఆరంజ్ బెల్ట్ విభాగంలో టి జైపాల్ గోల్డ్ మెడల్,జీ శంకర్,బి అఖిల్ గోల్డ్ మెడల్స్ సాధించి అత్యంత ప్రతిభ కనబరిచారు అన్నారు. అలాగే బ్లాక్ బెల్ట్ జూనియర్ విభాగంలో గ్రాండ్ చాంపియన్షిప్ ని కైవసం చేసుకున్న ఏ సురేష్,బెస్ట్ కోచ్ అవార్డు అందుకున్న పి నాని బాబుని జాతీయస్థాయి కుంగ్ ఫ్యూ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఈ మేరకు వారియర్ మాంక్స్ కుంగ్ ఫ్యూ ప్రెసిడెంట్ కే మురళి,ఫౌండర్ ఎల్ వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు తాడి శ్రీనివాస్ రెడ్డి( బట్టి శ్రీను ), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) నామల సూరిబాబు, మెడపాటి రామారెడ్డి, గెలుపొందిన విద్యార్థులను దించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి





...జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. ఈ మధ్య కాలంలో నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో, రోడ్డు ప్రమాదల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల కోసం మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఎన్ హెచ్ 63 కమర్ పల్లి నుండి బోధన్ వరకు గల 77 కిలోమీటర్లు పరిధిలో గల రోడ్డు ను పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, ఎన్ ఐ సి శాఖ, పంచాయతీ శాఖ, మోటార్ వెహికిల్ శాఖ , 108 సర్వీస్ శాఖ ల అధికారులతో సమన్వయంతో క్షుణ్ణంగా పర్యవేక్షణ చేశారు. ఈ పర్యవేక్షణ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు.ప్రజల ప్రాణ రక్షణ కోసం ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వర్షం కారణంగా రోడ్డులో ఎక్కువగా గుంతలు ఏర్పడడం వలన ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని వాటి మరమ్మత్తులు త్వరగా చేయాలని అన్నారు. ఎన్ హెచ్ 63 పరిదిలో ఉన్నటువంటి దుకాణాలు, అడ్వటైజ్మెంట్లు బోర్డ్స్, విగ్రహాలు వెనుకకు జరిపించాలని తెలిపారు. గ్రామాలలో పాదాచార్లు దాటుటకు జీబ్రా క్రాసింగ్ లైన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొన్నిచోట్ల జంక్షన్లు మూసి వేయడానికి బారికేడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మూల మలుపుల రోడ్డులో విశాలముగా కనపడే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై ఆర్మూర్ పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదం సంఘటన దృశ్యాన్ని తిలకించడం జరిగిందన్నారు. రిఫ్లెక్షన్ రేడియం స్టిక్కర్లను అవసరం గల చోట్ల ఏర్పాటు చేయాలన్నారు.అప్రోచింగ్ రోడ్ల వద్ద అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేశారు.జాతీయ రహదారి ని కలిపేటటువంటి అన్ని రకాల రోడ్లకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.వేగ నియంత్రణ పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. బ్లైకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని గ్రామాలలో గ్రామ ప్రజల నిర్ణయం మేరకు వారి సూచనలను కూడా తీసుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్ణయించి పోలీసులు చేస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో ప్రజల కూడా సహకరించాలని తెలియజేశారు. ప్రజలు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎన్ హెచ్ పెర్కిట్ ఈ ఈ . మలారెడ్డి , ప్రాజెక్టు డైరెక్టర్ మంచిర్యాల అజయ్ , ఆర్టిఏ అధికారి ఉమా మహేశ్వర్ రావ్, ఆర్ అండ్ బి ఏ ఈ సతీష్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయం సిబ్బంది రామకృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ , ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, బోధన్ ఏసిపి శ్రీనివాస్, ఐ ఆర్ ఏడి మేనేజర్ వర్మా, 108 ఈఎంఆర్ఐ సర్వీసెస్ రామలింగేశ్వర రెడ్డి, అర్మూర్ మున్సిపల్ కమీషనర్ రాజు , సీఐ లు ఎస్సై లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగరంలో భారీ తిరంగా ర్యాలీ








**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఇందూర్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా నుండి తిలక్ గార్డెన్ వరకు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు యువత విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని గుండెల నిండా దేశభక్తితో భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ఇందూర్ నగరం హోరెత్తి పోయింది. తిలక్ గార్డెన్స్ చౌరస్తా లో సామూహిక జాతీయ గీతలాపన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో తల్లి భారతవని దాస్య సంకెళ్లు తెంచడానికి ఎందరో వీరులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అర్పించడం జరిగిందని వారి బలిధానాల కారణంగా మనం ఈ రోజు స్వేచ్ఛ వాయువును పీల్చుకొ గాలుగుతున్నా మన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటు భారతదేశ ఐక్యతను, జాతీయతను దేశభక్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పే విదంగా భారత దేశమంతటా నరేంద్రమోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇందూర్ నగరంలోని గాంధీ చౌక్ నుండి తిలక్ గార్డెన్ వరకు పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి అంటే కారణం మనలో ఉన్న దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయలే అని తల్లి తండ్రులు కానీ గురువులు కానీ చిన్నప్పటినుండే పిల్లలో దేశభక్తి పెంపొందించే విదంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ కి జిజీయాభాయ్ ఎలా దేశభక్తిని నూరి పోషిందో ఆ విదంగా ప్రతి ఇంట్లో ఒక శివాజీ మహారాజ్ ను తయారు చేయాలన్నారు. సమాజంలో మనుషులు ఎందరో పుడుతుంటారు కానీ చరిత్రలో కొందరే నిలుస్తారు అని అలా చరిత్ర పూటలలో నిలిచినవారిలో భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీభాయ్ లాంటి వీరులను, వీరవనీతలను ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు పోవాల్సిన అవసరం ఉందని సూచించారు. దేశాన్ని రెండు వందల సంవత్సరాలు బ్రిటిష్ వాడు పరిపాలించి దోచుకుంటే, మత ప్రతిపదికన ఈ దేశాన్ని విచ్చిన్నం చేసింది కాంగ్రెస్ అని కాంగ్రెస్ అరవై ఏండ్ల పాలనలో తల్లి భరతమాత తల వంటి భాగం కాశ్మీర్ లో మన త్రివర్ణ పథకాన్ని ఎగురావేయలేని పరిస్థితి మనం చూసామని కానీ కేంద్రంలో బిజెపి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక కాశ్మీర్ వికసిత్ భారత్ లో స్వేచ్ఛ వాయువుని పీల్చుకుంటుందని , దేశంలో శాంతి భద్రతలు కానీ సంక్షేమ ఫలాలు కానీ అట్టడుగు స్థాయి చివరి వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు చేరుతున్నాయన్నారు. భారత్ వైపు కన్నెత్తి చూసే ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ ఒక గుణపాఠం అన్నారు. భారత్ రక్షణ వ్యవస్థ చూసి ప్రపంచ దేశాలు నివ్వేర పోయాయన్నారు. ప్రపంచ దేశాలకే పెద్దన్న పాత్ర పోషించే స్థాయికి భారత్ చేరుకుందని, భారతీయుల అందరి లక్ష్యం జాతీయ పునర్నిర్మాణం భారత దేశాన్ని విశ్వగురుగా చూడాలనే సంకల్పం సాకారానికి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కలిసి ముందుకు పోవాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలాలు ఎండుతున్నాయి

**వందలాది టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి**

**మంత్రులకు సోయి లేదు : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి**



**నల్గొండ :** నాగార్జునసాగర్ నుంచి వందల టీఎంసిల నీరు సముద్రంలో కలుస్తున్నా జిల్లాలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విమర్శించారు. ఏఎంఆర్పీ కాలువ కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదు. జిల్లా మంత్రులకు చిత్తశుద్ధి లేదు. ఏపీ కి నీళ్లు వదిలేంత ఆతృత, జిల్లాలో రైతులకు నీళ్లు ఇవ్వాలనే తపన లేదని అన్నారు. మా పాలనలో వరుసగా 8 ఏళ్లు చెరువులు నిండుగా ఉంచి? ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చాం. ఏఎంఆర్పీ లిఫ్ట్ కింద డి25, డి26, డి29, డి31, డి39, డి0 డిస్ట్రిబ్యూటరీల కింద 70 వేల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత బీఆర్ఎస్ దే. కోమటిరెడ్డి మంత్రి అయిన తర్వాత మళ్లీ పొలాలు ఎండిపోతున్నాయి. హెలికాప్టర్ల ఆర్భాటాలు, కమిషన్ దందాలు తప్ప రైతుల పట్ల ప్రేమ లేదని అన్నారు. గోదావరి నీటిని ఆంధ్రకు కట్టబెట్టే యత్నాలు జరుగుతున్నాయి. రైతులు ధర్నా చేస్తే కేసులు పెట్టడం దుర్మార్గం. కనీసం ఉదయ సముద్రం నింపడంలేదని అన్నారు. కోమటిరెడ్డి ? ఉత్తమ్ ఇద్దరూ అసమర్థులే. కృష్ణ జలకళ ఉన్నా, జిల్లాలో చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయి, గత సంవత్సరం కూడా ఇదేవిధంగా పంటలు ఎండబెట్టారు. వెంటనే పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. నల్గొండ గెస్ట్ హౌస్ను మంత్రి సొంత క్యాంపు ఆఫీస్గా మార్చడం అధికార దుర్వినియోగం. నల్గొండ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. కోమటిరెడ్డి క్షుద్రపూజలు అని పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారు. కోమటిరెడ్డి కి మంత్రి పదవికి అర్హత లేదని అన్నారు.

## ప్రకాశం జిల్లా రాచర్ల మండలం అనుమలవీడు గ్రామంలో బాలిక కిడ్నాప్ కదా సుఖాంతం..

(ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన డిఎస్పి నాగరాజు.)



**( సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక:డిస్టిక్ స్టాప్ రిపోర్టర్)** ప్రకాశం జిల్లా, రాచర్ల మండలంలోని అనుమల వీడు ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న అంజలిని గుర్తుతెలియని దుండగులు కొందరు కారులో వచ్చి కిడ్నాప్ చేసి బాలికను ఎత్తుకు వెళ్ళినట్లు గుర్తించిన పోలీసులు.జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన డీఎస్పీ నాగరాజు కడప, నంద్యాల, కృష్ణాజిల్లా వైపు వెళ్లే వాహనాలపై నిఘా ఉంచడంతో పాటు చెక్ పోస్టులలో సిబ్బందిని అప్రమత్తం చేయడంతో భయంతో బాలికను పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు వద్ద విడిచిపెట్టి వెళ్లిపోయారు. పెద్దారవీడు పోలీసులు బాలికను తమ సంరక్షణ లోకి తీసుకొని బాలికను తన తల్లిదండ్రులకు అప్ప గించారు. ఒక్కసారిగా తమ కూతురు కనిపించడంతో కన్నీటితో హత్తుకున్న తల్లి రాజేశ్వరి, తండ్రి పాపయ్య.గంటల వ్యవధిలోనే పాపను గుర్తించి తమకు అప్పగించిన జిల్లా ఎస్పీ దామోదర్ కు పోలీసు సిబ్బందికి రుణపడి ఉంటామన్న బాలిక తల్లిదండ్రులు.

## గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

కార్మికుల ఇన్సూరెన్స్ అయిపోయిన పట్టించుకోవడం లేదు,






ములుగు మండల కేంద్రంలో 20 సంవత్సరాల పైగా పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికుడు కొమ్ము యాదగిరి ప్రమాదవశాస్తూ స్తంభం మీద నుండి కింద పడి చనిపోతే కనీసం స్పందన లేదు, బీమా కట్టలేదు కుటుంబానికి ఇల్లు లేదు ఆదాయం లేదు ప్రభుత్వ వెంటనే ఆదుకోవాలి లేనిచో చలో ములుగు ప్రకటించి ప్రభుత్వంతో యుద్ధం చేస్తాం గ్రామపంచాయతీ కార్మికుల నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లా, మండల గ్రామాధికారులపై చర్యలు తీసుకోవాలి. సిఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య

# నేను జూపల్లి కృష్ణారావు మంత్రిని మాట్లాడుతున్న

**తల్లింద్రులపై బెంగతో ఉన్న చిన్నారి బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసిన మంత్రి**

**చిన్నారిని చూసి వెళ్లాలని సూచించిన మంత్రివి**

**ద్యార్థిని ఓదార్చి ధైర్యం చెప్పిన మంత్రి జూపల్లి**

**గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జూపల్లి కృష్ణారావు**

**కొల్లాపూర్ :** పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇటీవల డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో మెనూ అమలుపై విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతుందా అని మంత్రి అడిగారు. "మా పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతోంది" అని తల్లిదండ్రులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలోని తరగతి గదిని సందర్శించారు. పర్యావరణం అంటే ఏంటని విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉద్బోదించారు. అనంతరం అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి అయినప్పటికీ ఇంకా ఎందుకు ప్రారంభం కాలేదని టిజిఈడబ్ల్యుఐడిసి డీఈ వెంకట్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్ను ప్రశ్నించారు. వెంటనే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా టీచర్లు కాంపౌండ్ వాల్, క్రీడా ప్రాంగణం, బాత్రూమ్ వసతులను మెరుగు పరచాలని కోరగా, మంత్రి అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తో మాట్లాడి, డీఎంఎఫ్టీ నిధుల ద్వారా బాత్రూమ్ ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే, కాంపౌండ్ వాల్కు నిధులు ఇప్పటికే మంజూరైన నేపథ్యంలో పనులను వేగంగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏఈ కి ఆదేశాలు ఇచ్చారు

**తల్లితండ్రుల మీద బెంగతో రోదించిన బాలికను ఓదార్చిన మంత్రి జూపల్లి**

నాగర్ కర్నూల్ మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన బాలిక తల్లిదండ్రల మీద బెంగతో రోదిస్తూ.. మంత్రి కంటపడ్డారు. దీంతో మంత్రి ఆ చిన్నారిని వద్దకు వెళ్లి ఓదార్చి, బాగా చదవుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ధైర్యం చెప్పారు. వెంటనే బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయాన్ని మంత్రి వారికి వివరించారు. ప్రతీ శనివారం లేదా ఆదివారం స్కూల్ ను సందర్శించి మీ పాపతో రెండు గంటల పాటు గడిపి వెళ్లాలని కోరారు. పాఠశాలకు వచ్చి ఆ విద్యార్థిని చూసి వెళ్లాలని సూచించారు. పాపతో వారితో మాట్లాడించారు. మంత్రి నుంచి ఫోన్ రావడంతో వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు



# 'కోర్ట్' శ్రీదేవికి పెళ్లయిపోయిందా? ఇది అసలు నిజం



ఈ ఏడాది వచ్చిన హిట్ సినిమాల్లో 'కోర్ట్' ఒకటి. తక్కువ బడ్జెట్‌తో తీసిన ఈ చిత్రం శ్రీదేవి అనే అమ్మాయి మంచి ఫేమ్ తెచ్చుకుంది. ఇప్పుడు అదే ఊపులో తమిళంలో ఒకటి, తెలుగులో ఒకటి రెండు చిత్రాలు చేస్తోంది. కొన్నిరోజుల క్రితమే సొంతంగా కారు కూడా కొనుక్కుంది. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో బాగానే వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఏకంగా ఈమెకు పెళ్లయిపోయిందనే టాక్ వినిపిస్తుంది. ఇంతకీ ఏంటి విషయం? శ్రీదేవి.. రీసెంట్‌గానే రాఖీ పండగని సెలబ్రేట్ చేసుకుంది. తన సోదరుడి చేతికి రాఖీ కట్టింది. ఆ వీడియోని తన ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. అయితే నెటిజన్లు ఈ వీడియో చూసి ఊరుకోకుండా.. ఈమె మెడలో పసుపు తాడు ఉందేంటి అని మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. ఏంటి ఈమెకు పెళ్లయిపోయిందా? ఇదెప్పుడు జరిగిందా? అని చాలా డిస్కషన్ నడుస్తోంది. అయితే అసలు సంగతి ఇది కాదు. రాఖీ పండగ శనివారం కాగా.. అంతకు ముందు రోజు తెలుగు రాష్ట్రాల్లో శ్రావణ శుక్రవారం సందడి కనిపించింది. అలా శ్రీదేవి ఇంట్లో కూడా వరలక్ష్మి వ్రతం చేసుకున్నారు. ఈ పూజ తర్వాత పసుపు తాడుకి కట్టిన కాసు(కాయిన్) మెడలో వేసుకుంది. అయితే దీన్ని తాళిబొట్టుగా పొరబడిన నెటిజన్లు.. పెళ్లయిపోయిందా అని కామెంట్స్ పెడుతున్నారు. ఇది అసలు సంగతి!



# ఎన్టీఆర్ విలన్ కాదా.. వార్2లో మరో స్టార్ విలన్.?

అగ్రనటులు ఎన్.టి.ఆర్, హృతిక్ రోషన్ కలిసి నటించిన 'వార్ 2' సినిమా మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు ఉండగా.. ఈ సినిమాతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నాడు. అయితే ఈ సినిమాలో ఎన్టీఆర్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నట్లు అందరూ అనుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హృతిక్‌తో కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ విలన్ అని అనుకున్నారు. కానీ తారక్ కూడా మంచి షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. అలాగే ఈ చిత్రంలో ప్రధాన విలన్ పాత్రలో 'యానిమల్' సినిమాతో సంచలనం సృష్టించిన బాబీ డియోల్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే నందమూరి అభిమానులకు పండగే అని చెప్పవచ్చు. ఇన్నిరోజులు తారక్ విలన్ అని నిరాశలో ఉన్న అతడి అభిమానులు ఈ వార్తతో ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే దీనిపై క్లారిటీ రావాలంటే సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.



# అజయ్ దేవ్‌గన్ పిలిస్తేనే వచ్చాడు

## ధనుష్‌తో రిలేషన్‌షిప్ వార్తలపై మృణాళ్ ఠాకూర్

తెలుగు, తమిళంతోపాటు హిందీ భాషల్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటారు మృణాళ్ ఠాకూర్, ధనుష్. ఈ ఇద్దరు ప్రస్తుతం తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారని తెలిసిందే. అయితే ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజులుగా నెట్టింట పుకార్లు షికారు చేస్తున్నాయి. కొందరు సోషల్ మీడియా యూజర్లు ఏకంగా మృణాళ్ ఠాకూర్ %ాజూశీఅటఎ% మ్యూజిక్ ప్లేలిస్టును వీరిద్దరి లిలేషన్‌షిప్‌కు సాక్ష్యంగా చూపిస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ వార్తలపై ఫైనల్‌గా మృణాళ్ ఠాకూర్ స్పందించింది. కోలీవుడ్ మీడియాతో చేసిన చిట్‌చాట్‌లో డేటింగ్ వార్తలపై స్పష్టత ఇచ్చింది. తనపై వస్తున్న పుకార్ల గురించి తెలుసునన్న మృణాళ్ ఠాకూర్.. ఆ పుకార్లు చాలా ఎంటర్‌టైనింగ్‌గా, నవ్వొచ్చేలా ఉన్నాయని చెప్పింది. 'మేమిద్దరం స్నేహితులం. ధనుష్ నాకు మంచి స్నేహితుడు. కేవలం అజయ్ దేవ్‌గన్ ఆహ్వానించడం వల్లే సన్నాఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో పాల్గొన్నాడని.. ధనుష్‌కు తాను ఇన్విటేషన్‌ను పంపలేదని స్పష్టం చేసింది మృణాళ్ ఠాకూర్. ఎవరూ కూడా ఆ విషయాన్ని అపార్థం చేసుకోవద్దని' చెప్పింది. ఈ కామెంట్స్‌తో ఇద్దరి మధ్య ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని క్లారిటీ ఇచ్చేసింది మృణాళ్ ఠాకూర్. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్ డెకాయిట్ సినిమాలో నటిస్తోంది. దీంతోపాటు హిందీలో మూడు సినిమాలు, తెలుగులో మరో మూవీ చేస్తోంది. ఇటీవలే కుబేర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ధనుష్.. ప్రస్తుతం ఇడ్లీ కడైతోపాటు పలు సినిమాలను లైన్‌లో పెట్టాడు. ధనుష్, ఆనంద్ ఎల్ రాయ్ కాంబోలో వస్తోన్న తేరే ఇష్క్ మే మూవీ షూటింగ్ ముగింపు పార్టీలో మృణాళ్‌ఠాకూర్ కనిపించడంతో మొదటిసారి ధనుష్‌తో ఈ భామ రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు వార్తలు తెరపైకి చ్చాయి. అయితే మరోసారి సన్నాఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో ధనుష్ కనిపించడంతో ఆ పుకార్లు మరోసారి హల్ చల్ చేశాయి.




# కింగ్డమ్'తో ఆకట్టుకున్నాడు.. ఇప్పుడు ఇలా

ప్రస్తుతం రాజమౌళితో సినిమా చేస్తున్న మహేశ్ బాబు.. ఆ బిజీలో ఉన్నాడు. మరోవైపు నిర్మాతగా కొత్త మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ మేరకు డీటైల్స్ బయటపెట్టారు. 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేశ్ మహా చాన్నాళ్ల తర్వాత మళ్లీ దర్శకత్వం చేస్తున్నాడు. ఇంతకీ ఈ మూవీ సంగతేంటి? హీరో ఎవరు? టాలీవుడ్‌లో హీరో కమ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్న సత్యదేవ్.. ఇటీవలే 'కింగ్డమ్'లోనూ హీరోకి సరిసమానంగా ఉండే నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలో ఆకట్టుకున్నాడు. ఇప్పుడు వెంకటేశ్ మహా దర్శకత్వంలో కొత్త సినిమా చేయబోతున్నాడు. దీనికి 'రావు బహదూర్' అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు ఫస్ట్ లుక్ కూడా వదిలారు.

సత్యదేవ్.. 'రావు బహదూర్' ఫస్ట్ లుక్ పోస్టర్‌లో డిఫరెంట్‌గా కనిపించాడు. చెప్పాలంటే గుర్తుపట్టడం చాలా కష్టం. ముసలి రాజు గెటప్‌లో అస్సలు గుర్తుపట్టలేనట్లు ఉన్నాడు. 'అనుమానం పెనుభూతం' అనే ట్యాగ్ లైన్‌తో ఈ మూవీ తీస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో రిలీజ్ చేస్తున్నట్లు కూడా ప్రకటించేశారు. గతంలో సత్యదేవ్-వెంకటేశ్ మహా 'ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య' అనే మూవీ చేశారు. కాకపోతే అది రీమేక్. ఇప్పుడు ఒరిజినల్ కంటెంట్‌తో వస్తున్నారు. ఈసారి ఏం మ్యాజిక్ చేస్తారో చూడాలి?

# జాన్వీ కపూర్ 'పరమ్ సుందరి' ట్రైలర్ చూశారా.!

బాలీవుడ్ యువ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'పరమ్ సుందరి' ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై దినేశ్ విజన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే పంజాబీ, మలయాళీ ప్రేమకథాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఆకట్టుకుంటున్న ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. ఈ చిత్రంలో సంజయ్ కపూర్, మంజ్యోత్ సింగ్, రెంజి పనీకర్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# సమాధులపైనే చెత్త పడేస్తున్నారు...


**అదిలాబాద్ :** శ్మశాన వాటికలు, డంపు యార్డులుగా మారిన దృష్టాంతం ఎక్కడా కనిపించదూ. స్మశాన వాటికలో ఎక్కడైనా సమాధులే ఉంటాయి. కానీ బెల్లంపల్లిలో మాత్రం శ్మశాన వాటికలో సమాధులతో పాటుగా చెత్త కుప్పలూ ఉండ డం రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో ఎరుగం. ఈ విచిత్ర పరిస్థితి బెల్లంపల్లి బల్దియాలో మాత్రమే తాండవిస్తోంది.మంచిర్యాల జిల్లా రెండవశ్రేణి గ్రేడ్ బెల్లంపల్లి మున్సిపాలిటీకి డంపుయార్డు కష్టాలు వీడటం లేదు. డంపుయార్డు సౌక ర్యం లేక ఎక్కడబడితే అక్కడ చెత్తను పడేస్తున్నారు. ఈ పని చేసేది ప్రజలు కాదు... అధికారుల ఆదేశం మేరకు సాక్షాత్తు మున్సిపల్ పారిశుద్ధ సిబ్బంది చేయడం గమ నార్హం. ఇలా పారిశుధ్య సిబ్బంది వ్యవహరించడానికి ప్రధాన కారణం డంపు యార్డు లేకపోవడమే.కాగా మున్సిపల్ అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడమే ఇందుకు ప్రధాన కారణం అన్న విమర్శలు వారిపై ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతమైన బెల్లంపల్లి మున్సిపాలిటీలో డంపు యార్డు లేకపోవడం మరీ విడ్డూరంగా ఉందని పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 34 వార్డులు ఉన్నాయి. కాగా వార్డుల రీత్యా మున్సిపాలిటీ గరిష్ట స్థాయిని సూచిస్తోంది.డంప్ యార్డుపై పురపాలక మండలకి ఏమాత్రం పట్టింపు కనిపించడం లేదన్న విమర్శలు సర్వత్రావ్యక్తం మవుతున్నాయి. పట్టణంలోని 34 వార్డుల్లోనూ సేకరించిన చెత్తను ఎక్కడ డంపు చేయాలో అర్థం కాని పరిస్థితిలో పారిశుద్ధ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. నిత్యం విధి నిర్వహణలో పారిశు ధ్య కార్మికులు చెత్తను ఎక్కడ వేయాలో అర్థం కాని ఆగమ్యగోచారంలో పనిచేస్తున్నా రు.చేసేదేమిలేక ప్రతినిత్యం చెత్తను పట్టణ శివారులో డంపు చేసి కార్మికులు ఊపిరి పీల్చుకునే పరిస్థితిలో ఉన్నారు. సేకరించిన చెత్తను పడేయడానికి కార్మికులు అష్ట కష్టాలు పడుతున్నారు.డంపు యార్డు సౌలభ్యం కొరవడి చెత్తను శ్మశాన వాటికల్లో పడేస్తున్నారు. కుప్పలు తెప్పలుగా చెత్తకుప్పలతో శ్మశాన వాటికలు కనుమరుగవుతున్నాయి. సమాధుల మీదనే చెత్తను పడేస్తున్నారు. ఇంక్లైన్ బస్తీ, కన్నాలబస్తీ, మార్కెట్ యార్డ్ వెనుకాల శ్మశాన వాటికలను ఇప్పటికే చెత్తతో నింపేశారు.పట్టణంలో ఇప్పటి వరకు అన్ని స్మశాన వాటికలు చెత్త కుప్పలతో నిండిపోయాయి. ఇక మిగిలింది గోల్ బంగ్లా శ్మశాన వాటికను అధికారులు గుత్త పట్టారు. పట్టణంలో సేకరించిన యావత్తు చెత్తను ట్రాలీలతో ఈ శ్మశాన వాటికలోనే డంపింగ్ చేస్తున్నారు. చెత్త కుప్ప లు పేరుకొని వర్షానికి తడిసి తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతున్నది. గురజాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే చెత్తను డంపు చేసిన




చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయి.రహదారి గుండా ప్రజలు దుర్వాసనను తట్టుకోలేక ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. అధికారుల అనాలోచితం డంప్ యార్డుకు పరిష్కారం దొరకక ప్రజలకు శాపంగా మారింది. శాశ్వత పరిష్కారం వైపు అధికారులు దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి. 1987 మున్సిపల్ ఆవిర్భా వం తదనంతరం డంప్ యార్డును బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల శివారులో ఏర్పాటు చేశారు.ఈ డంప్ యార్డులో చెత్తను కాల్చివేయడంతో తద్వారా వచ్చే పొగ సమీపం లో ఉన్న కన్నాల బస్తి, మధునన్న నగర్, ఇందిరమ్మ కాలనీ, కొత్త బస్టాండ్ ఏరియా ప్రజలను ఊపిరి సలపనివ్వలేదు. అనునిత్యం పొగ మేఘాలు కాలనీలను కమ్మేసి నరకాన్ని చూపించాయి. పిల్లలు, వృద్దులకి ప్రాణ సంకటంగా మారింది. డంపు యార్డును ఎత్తివేయాలని ప్రజలు ఆందోళనకు దిగారు. కన్నా ల బస్తి, మధునన్ననగర్, కొత్త బస్టాండ్ ప్రజ లు దినమొక గండంగా కాలం వెళ్లి తీశారు. ప్రజలు అనారోగ్యానికి గురయ్యారు. ప్రజల ఒత్తిడి మేరకు డంపు యార్డును అధికారు లు ఎత్తివేయక తప్పలేదు. ఇక అప్పటినుంచి డంప్ యార్డ్ కు అనువైన స్థలం దొరకలేదనే వంకతో కాలయాపన అవుతూనే ఉంది.అధికారుల చిత్తశుద్ధిలేమి, నిర్లక్ష్యం వెరసి బెల్లంపల్లిలో డంపు యార్డుకి ముహూర్తం రావడం లేదు. డంపు యార్డు ఏర్పాటుపై చిత్తశుద్ధి కనపరచాలని ప్రజలు కోరుతున్నా రు. బెల్లంపల్లి శివారులో విశాలమైన ప్రభు త్వ స్థలాలు కోకోలుగా ఉన్నాయి. అధికారులకు డంపు యార్డుపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇట్టే ఫలించక మానదు. ఇకనైనా అధికారులు జాప్యం చేయకుం డా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అనువైన స్థలంలో డబ్బు యార్డు ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమాధుల్లో చెత్త కుప్ప లు నింపివేసి చేతులు దులుపుకోవడం అటుంచితే తమ జ్ఞాపక చిహ్నాలను చెత్త కుప్పలతో నింపేసి అవమానించినట్టుగా స్థానిక ప్రజలు భావిస్తున్నారు.ఈ విషయా న్ని అధికారులు పరిగణంలోకి తీసుకోవాల్సింది ఉంది. ఇప్పటివరకు వారి మనో భా వాలను గాయపరచిన విషయాన్ని మున్సిపల్ అధికారులు తమను తాము పరిశీలిం చుకోవాలి. ప్రజల పట్ల వారి మనో భావాల ను గౌరవించడం అధికారుల ప్రధాన విధిలో ముఖ్యమైనదిగా పలువురు వారికి గుర్తు చేస్తున్నారు

# కొంప ముంచుతున్న డేటింగ్ యాప్స్

**హైదరాబాద్ :** ప్రస్తుతం డేటింగ్ యాప్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇందులో తెలియని వ్యక్తులతో డేటింగ్ చేస్తుంటారు. చివరకు ఇదే కొంపముంచుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్‌జీబీటీ డేటింగ్ యాప్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి ఓ యువకుడితో మాట్లాడాడు. మొదట్లో చాటింగ్ చేసుకునే వారు. ఆ తర్వాత ఓ హోటల్‌లో ఇద్దరు కలిశారు. వీరిద్దరూ కలిసి నగ్నంగా ఉన్న సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు వీరి ఫొటోలు తీసి బెదిరించారు. 65 ఏళ్ల వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎన్ని సార్లు ఇచ్చినా మళ్లీ అడగడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుప్రస్తుతం హైదరాబాద్‌లో ఇలాంటి కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటి డేటింగ్ యాప్‌లో కలిసి మోసం చేస్తున్నారు. ఎక్కువగా స్వలింగసంపర్కుల మధ్య ఇలాంటివి జరుగుతున్నాయి. సాధారణంగా ఈ ఎల్‌జీబీటీ యాప్స్‌లో లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్స్ ఉంటారు. ఇందులో ఎవరైతే ధనికులు ఉంటారో వారినే టార్గెట్ చేసి మోసం చేస్తున్నారు. వీరికి ఈ యాప్స్ ద్వారా దగ్గర అయ్యి ముగ్గులోకి దించుతున్నారు. ఆ తర్వాత వారిని హోటల్స్, ఫామ్




హౌస్‌లకు పిలిచి మత్తులోకి దించి నగ్న ఫొటోలు తీస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కి చెందిన మరో డాక్టర్‌కు కూడా ఇలానే జరిగింది. ఒక యాప్‌లో పరిచయమైన వ్యక్తితో చాటింగ్ చేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి పిలవగానే ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు.మద్యం మత్తులో ఉన్నప్పుడు, ఆ వ్యక్తి డాక్టర్ నగ్న ఫొటోలు తీశాడు. ఈ విషయం తెలియని డాక్టర్ అక్కడి నుంచి తిరిగి వచ్చాడు. కానీ కొన్ని రోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ నగ్న ఫోటోలను వాట్సాప్‌లో పంపి, బ్లాక్‌మెయిల్ చేయడం మొదలుపెట్టారు. భయపడిన డాక్టర్ మోసగాళ్లు అడిగిన డబ్బులు ఇచ్చారు. ఇలాంటి కేసులు ఎక్కువగా రావడంతో పోలీసులు వీరిపై నిఘా పెట్టారు. డేటింగ్స్, ట్రాన్స్ వారిని గుర్తిస్తున్నారు. మోసం చేసేవారు ముందుగా ఎల్‌జీబీటీ యాప్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. ఆ తర్వాత పలుకుబడి, డబ్బులు ఉన్న వారిని టార్గెట్ చేస్తారు. వారితో ప్రేమగా మాట్లాడి, స్నేహం చేసి మెల్లిగా తమ ఉచ్చులోకి లాగుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఎక్కువ కావడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. తెలియని వ్యక్తులను కలిసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మత్తులోకి ఎక్కించి ఆ తర్వాత చీట్ చేస్తున్నారని తెలిపారు.

# తెలంగాణ రహదారి అభివృద్ధికి నూతన శకం

హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ నాక్ ఆడిటోరియంలో హామ్ ప్రాజెక్టు రహదారులపై కీలక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డా. ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. రోడ్లు-భవనాల కార్పొరే షన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణా రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రోడ్లు-భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఔ. శ్రీధర్, ఈఎన్సీలు, సీఈలు, ఇంజనీర్లు, బ్యాంకర్లు, కాంట్రాక్టర్లు, వర్క్ ఏజెన్సీలు పాల్గొన్నారు. మంత్రులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి హామ్ ప్రాజెక్టు విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖ ల్లో ఒక్కో శాఖలో 17 ప్యాకేజీల చొప్పున మొదటి విడతలో 13730 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించనున్నారు. ఈ ప్యాకేజీ కు సంబంధించిన సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.హామ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తెలంగాణలో రహదారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హామ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. రహదారులు బాగుంటేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని, పరిశ్రమలు, పెట్టుబడులు ఆకర్షితమవుతాయని, అభివృద్ధి ఫలాలు ప్రజలకు సులభంగా చేరుతాయని ఆమె స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు ఆధునిక రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని




తెలిపారు. వేగంగా, నాణ్యమైన రహదారులు నిర్మించేందుకు హామ్ విధానాన్ని అవలంబిస్తున్నామని, పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతే ఈ విధానానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు.హామ్ విధానంలో నిర్మించబోయే రహదారుల నిర్మాణ ఖర్చులో 40 శాతం ప్రభుత్వమే భరిస్తుందని, మిగిలిన మొత్తాన్ని కాంట్రాక్టర్లు సమీకరించుకోవాలని సీతక్క వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు ఎలాంటి అదనపు భారం లేకుండా తక్కువ సమయంలోనే వేల కిలోమీటర్ల రహదారులను నిర్మించబోతున్నామని తెలిపారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యత సైతం కాంట్రాక్టర్లే చేపడతారని వెల్లడించారు. హామ్ విధానంలో పనులు చేపట్టే ఏజెన్సీలు, బ్యాంకులు, కాంట్రాక్టర్లకు ప్రజా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రహదారి వ్యవస్థ బలోపేతానికి హామ్ విధానం ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ఈ రాష్ట్రంలో రాజధాని నుంచి చివరి గ్రామం వరకు ఆధునిక రహదారులు వేయడం లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.మారుమూల గూడెంలు, తండాలు, పల్లెలకు రహదారి వ్యవస్థను బలోపేతం చేసేం దుకు హామ్ ప్రాజెక్టుతో శ్రీకారం చుట్టామని, దేశానికి ఆదర్శ వంతమైన రహదారి వ్యవస్థను నిర్మించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రజా ప్రభుత్వ సంకల్ప మని సీతక్క అన్నారు. ఈ సంకల్పాన్ని సాకారం చేసేందుకు అందరి సహకారం అవసరమని ఆమె ఆకాంక్షించారు.

## తెలంగాణలో భారీ వర్షాలు..

-మొదటిపేజీ తరువాయి

ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి. విద్యుత్‌కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. హైదరాబాద్‌లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలి. 24 గంటలు అందుబాటులో ఉండాలి.అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి. రాబోయే 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలి.లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి.ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూంకు చేరేలా చూడాలి. ఉద్యోగులు,సిబ్బంది సెలవులు రద్దు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్‌లో ప్రమాద స్థాయికి నీరు చేరిన చోట ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అలెర్ట్ చేయాలి. వర్షాల నేపథ్యంలో మూడు కమిషనరేట్‌లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలి. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలి. క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి. పరిస్థితులను బట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాలి. ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలి.అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయొద్దు సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలి. రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలి' అని సూచించారు.

## ఆధార్ అప్‌డేట్ ఉంటేనే.. ఫ్రీ జర్నీ!!

-మొదటిపేజీ తరువాయి

చేసుకోకపోవడంపై కొందరు కండక్టర్లు మహిళా ప్రయాణికులపై అసహనం? వ్యక్తం చేస్తుండడం గమనార్హం. అయితే ఆధార్ అప్‌డేట్ వ్యవహారం అనుకున్నంత ఈజీగా సాగడం లేదు. ఈ తరుణంలో ఫ్రీ టికెట్ జర్నీకి ఇబ్బందులు తప్పవా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో.. ఆధార్ అప్‌డేట్ ఉంటేనే టికెట్ అనే దానికి అధికారిక ఉత్తర్వులు ఏమైనా జారీ అయ్యాయా?.. పోనీ ఉద్యోగులకు ఏమైనా ఆదేశాలిచ్చారా? అనేదానిపై తెలంగాణ ఆర్టీసీ స్పందించాల్సి ఉంది.

### సిగ్నల్ లేదు.. పైసలియ్యండి!

తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో క్యాష్‌లెస్ పేమెంట్‌లో భాగంగా.. ఆన్‌లైన్ పేమెంట్లను క్యూఆర్ కోడ్‌తో ప్రోత్సహిస్తోంది తెలంగాణ ఆర్టీసీ. అయితే కొందరు కండక్టర్లు ఈ విషయంలో తీవ్ర అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రయాణికులు అధికంగా ఉండడమో లేదంటే ఇతర కారణాలో తెలియదుగానీ.. సిగ్నల్ లేదని, టికెట్ మిషన్ పని చేయడం లేదని.. ఏదో ఒక కారణం చెబుతూ టికెట్‌కు క్యాష్ చెల్లించాలని కోరుతున్నారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ సిటీ బస్సుల్లో ప్రయాణికులు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

అధికారులను ప్రత్యేకంగా నియమించాలి. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలి. వరదలపై ఫిర్యాదు కోసం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా ఉండాలి. విద్యా సంస్థలకు సెలవులపై తగు చర్యలు తీసుకోవాలి. ఐటీ ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేసేలా అప్రమత్తం చేయాలి. వీలైనంత వరకు ప్రజలు రహదారులపైకి రాకుండా చూడాలి. ప్రాణ, ఆస్తి, పశుసంపద నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి"అని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి

పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు.
దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను బండి సంజయ్ అభినందించారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న శత్రు ఆస్తుల(ఎనిమీ ప్రాపర్టీస్) సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## బీసీ గర్జన సభను మరోసారి వాయిదా

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కథన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కథనభేరి సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. అసలు అయితే ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కథన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తొలుత నిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది.

## రాజగోపాలరెడ్డి పదవికి అడ్డుకుంటున్నెదవరు..

**నల్గోండ :** కాంగ్రెస్ అధిష్ఠానం నాకిచ్చిన మంత్రిపదవి హామీని అమలుచేయకుండా రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారు. వాస్తవాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు ధన్యవాదాలు' అని మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని.. ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయాలని కోరా రు.అవినీతిరహిత పాలన అందించాలం టూ సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట నిజమేనని డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క ఓ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్న అం శంపై రాజగోపాల్‌రెడ్డి స్పందించారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నేతలు అడ్డుకుంటున్నారనే వాస్తవాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బయటపెట్టారని తెలిపారు.తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని తాను ఆశిస్తున్నట్టు రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. గత కొన్నిరోజులుగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి అంశం తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన పలుమార్లు విమర్శలు కూడా చేశారు. మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. సీఎం రేవంత్‌రెడ్డిని పదేపదే టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్న రాజగోపాల్ రెడ్డిని పార్టీలో నుంచి పంపేందుకు రంగం సిద్ధం అయినట్లుగా తెలుస్తోంది.